# మనోబాధ

భాగ్యవతి.కె

"ఎంతసేపైందండి, వచ్చి...!" అంటూ రమ, హాస్పిటల్ నుంచి వచ్చి, కోటైనా తియ్యకుండా కుర్చీలో కూర్చుని పరధ్యానంగా ఎక్కడికో చూస్తూ ఆలోచిస్తున్న శేఖర్ దగ్గరకు వచ్చింది.

"ఇప్పుడే రమా...ఇప్పుడేవచ్చాను"

"ఉండండి కాఫీ తెస్తా..." అంటూ వెళ్లి రమ కాఫీ పట్టుకొచ్చి టేబిలుపై పెట్టి, శేఖర్ కోటు తీస్తూ...

"ఏమిటండీ! అలా ఉన్నారు? తలనొప్పిగాఉందా...?" అని కోటు స్టాండుకు తగిలించివచ్చి శేఖర్‌కు ఎదురుగా కూర్చుంది.

కాఫీ తాగుతూ శేఖర్ "ఏం లేదు రమా..." అన్నారు.

"ఆదేమిటండి అంత సీరస్‌గా ఉన్నారు...ఏం లేదంటారేం? నాతో చెప్పకూడదా యేం?" అంది లాలనగా.

— 4 వ పేజీ చూడండి.



జీసస్‌కు ఈ విషయంలో ప్రమేయం లేనట్లు నిశ్చలంగా నిర్వికారంగా మౌనంగా ఏదో ఓ అతీంద్రియమూ అలౌకికమూ అయిన శక్తిపై మనస్సు లగ్నం చేసి ధ్యానం చేస్తున్నట్లు నిలబడిపోయాడు.

అతిజాగ్రత్తగా చాతురితో లూసియస్ ఇచ్చే సమాధానాలు పిలేట్‌ను విసుగెత్తించాయి. ఎంత వాగ్యుద్ధం జరిగినా పాము చావక కర్ర విరగకుండా నడుస్తోందాయ్ వాదము. ఆఖరికి పిలేట్ జీసస్‌నే ప్రశ్నించాడు.

"అయితే నువ్వు రాజువేనా?

# కింగ్ ఆఫ్ కింగ్స్

ఎంతో వ్యాఖ్యానానికి వీలుగా అడిగినమాట అది. ఇంతసేపటి వరకు మౌనంగా ప్రాపంచిక విషయసంబంధం లేనట్టున్న జీసస్ సమాధానం చెప్పాడు. "నా రాజ్యం భగవంతుని రాజ్యం మాత్రమే."

పిలేట్ ఎలాగైనా ఒప్పించాలనుకున్నాడు. "ఓహో! నువ్వు రాజువే నన్నమాట?"

"ఆమాటన్నది మీ పెదవులు. నేను కాదు. నేను భూమి మీదికి వచ్చింది సత్యంలో నమ్మకంగల వారికి దాన్ని గురించి బోధించేందుకు మాత్రమే."

"ఏమిటా సత్యం?"

జీసస్ ఓ దీర్ఘ ఉచ్ఛ్వాసం తీసుకున్నాడు. "మీ ఆత్మ సత్యమని నమ్మినదే సత్యం."

"ఇక్కడున్న మానవం విచారించేది నాజరెత్‌కు చెందిన జీసస్ అనే వ్యక్తినిగాని సత్యాన్ని కాదు" లూసియస్ గంభీరస్వరం వారి సంభాషణకు అంతరాయం కల్గించింది.

(ఇంకా ఉంది.)

---

# మహాగబాధ

24 వ పేజీ తరువాయి

"కాదు రమా! ఇవ్వాళ కేసొకటి ఫెయిలయింది. చాల పేథటిక్ స్టోరీ ఆమెది, ఆ అమ్మాయిది ...." శేఖర్ దిగులుగా చెప్తున్నారు.

రమ శేఖర్ మొహంలోకి చూస్తూ వింటున్నది.

"వంటికి ఏమైనా జబ్బయితే చేసిన ప్రయత్నానికి ఫలితముంటునేమో రమా, కాని ఏం చెయ్యను రమా, మందులతోను, మంచి మాటలతోను పోయే జబ్బుకాదు .... ఆ అమ్మాయిది" కాఫీ తాగి గ్లాస్ టేబుల్‌పై పెడుతూ.

"ఆయినా ఆడవాళ్ళ మనస్సులు మరీ సున్నితం కదా. మనసు నెవరికో శాశ్వతంగా ప్రసాదించడం, అతనెవరో తనవారి తాను చూసుకుంటే .... కుళ్ళి కుళ్ళి కృశించిపోయి, ఇంక తన కెవరూ లేనట్లు, అతనే తన సర్వస్వమనుకొని, తల్లిదండ్రులను కూడ పరాయివారిగా తలంచుకొని చివరకు ప్రాణాలు త్యజించటం .....". ఏమి కేసొకటో శేఖర్ విషాదంగా చెప్తున్నాడు.

ఇంతలో, "శేఖర్ బాబుగారండీ, ఉన్నారండీ" అనే పనిమనిషి రంగయ్యమాట విని ఎవర్రా అంటూ శేఖర్ లేచాడు. ఇంతలో శేఖర్ నేస్తాలో ఇద్దరు వ్యక్తులు హుషారుగా లోపలి కొచ్చేప్పటికి రమ చరచరా లోపలికి వెళ్ళిపోయింది.

* * *

రమ తల్లి లేని పిల్ల కావడంచేత రమను చిన్నప్పటి నుంచి వాళ్ళ పెద్దమ్మగారు తనదగ్గరే ఉంచుకొన్నారు. రమా, రాజన్నా చిన్నప్పు డెంత బాగా ఆడుకొనేవారు! అన్నయ్యా రమా ఒకటే పోట్లాటలు. అన్నయ్య మాటిమాటికి కొడుతుండేవాడు రమను. రమ ఊఁ అంటే చాలు అలుగుతుండేది. పెద్దమ్మ అన్నయ్యను తిట్టేది. అన్నయ్య చిక్కమొగం వేసేవాడు. రమకు జాలేసేది. మళ్ళా అన్నయ్య జట్టు కెళ్ళిపోయేది. నవ్వుకుంటూ హాయిగా తిరిగొచ్చేవారు. ప్రొద్దుట లేచి కాఫీ త్రాగి టిఫిన్ తిని బట్టలేసుకొని స్కూలు కెళ్ళేవారు. మళ్ళా వచ్చి ఆటలు, కొట్లాటలు, గిల్లికజ్జాలు, అలకలు. రాజన్నను విడిచి రమ ఉండలేకపోయేది. చిన్నతనం అలా గడిచిపోయింది. అన్నయ్య కాలేజి హైస్కూల్లోను రమ మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్లోను చేరారు.

వాళ్ళు అప్పుడప్పుడూ వచ్చి చూసిపోతూ సెలవల్లో రమను తీసికెళ్ళిపోయేవారు. అక్కడ వాళ్ళకు పెద్ద మేడ, రేడియో, అన్నీ ఉన్నాయి. ఐనా ఏం బాగుండేదికాదు. రాత్రోజులుండి అన్నయ్యను రమ్మని ఉత్తరం రాసేది రమ. అన్నయ్యొచ్చేవాడు. ఇద్దరూ కలిసి కాకినాడ వచ్చేసేవారు. అన్నయ్య వాళ్ళ స్కూలుగొడవలు ఒకటే చెప్పి నవ్వించేవాడు. అబ్బాయిలు, అమ్మాయి ల్నేడిపించడం, వాళ్ళు పిల్ల నేడ్పించడం, పిల్లంతా మేష్టర్ల నేడ్పించడం ఒకటేమిటి. పిల్లలో ఒక హీరో, ఒక సినిమా అమ్మాయిల్లో ఒక హీరోయినూ సైడు హీరోయినూ...ఏవేవో చెప్పేవాడు. తనది కో ఎడ్యుకేషన్ కాదేమో అన్నయ్య చెప్పే కబుర్లు వింతగా వినేది. అలా హైస్కూలు చదువులు ముగిసిన తర్వాత ఇద్దరూ పి. యు. సి. లో జాయిను అయ్యారు. పి. యు. సి. కి వెళ్ళేటప్పుడు గ్రూపు సెలక్షన్లో తను సైన్సు తీసుకుందామన్నయ్యా ఇద్దరం కలిసి చదువుదా మంది.

"ఛట్! ఆ సైన్సు నాకు గిట్టదు. నువ్వు చదువుకోవే, సైన్సు, నేను ఆర్ట్సు చదువుతా" నన్నాడు. అలాగే ఇద్దరూ రెండు గ్రూపులూ చదవడాని కంగీకరించి కాలేజిలో చేరారు. అబ్బాయిలతో కలిసి చదవడం కొత్తగా ఉండి రమ బెరుకు బెరుగ్గా ఉండేది.

అన్నయ్య హైస్కూల్లో కంటే కాలేజి జీవితంలో ఇంకా హుషారుగా ఉండేవాడు. హైస్కూలు కన్నా కాలేజీ జీవితం "హాయి" అనేవాడు.

వాళ్ళ క్లాసులో పద్దెనిమిదిమంది అమ్మాయిలట! ఫస్టుక్లాసువేసంట కాని ఏం బాగుండదట. వాళ్ళందరకు వాళ్ళు పెట్టే పేర్లు, వాళ్ళ తెలుగు మేష్టారు రాగాలు, ఇంగ్లీషు మేష్టారు డిగ్నిఫైడ్ స్పీచ్, ఏమేమో చెప్పేవాడు.

అన్నయ్యకు ఇంగ్లీషంటే చాల ఇష్టం. మాటకి ఏవేవో కొటేషన్లు చెప్పేవాడు.

"రమా! మా 'నిరీక్షణ' లేదూ!"

"ఏవ రన్నయ్యా?"

"అబ్బ ఏమవే, ఎవరైతే నేం?"

"ఊఁ"

"నిరీక్షణకు ఇంగ్లీషులో ఏమన్న రమా"

"ఆవ్. అన్నయ్యా! నిరీక్షణంటే పేరేనా?"

"పిచ్చి తల్లీ! ఏతేదానవే. "ఎక్‌సెప్" రమా! ఎక్‌సెప్!"

"నిరీక్షణ." అనేటన్నయ్యా ఎందుకు పెట్టా రా పేరు.

"ఆఁ ఆఁ ఏముందీ. ఐహోతే, ఎందుకో నిరీక్షిస్తున్నట్టు కూర్చుంటుంది ఎప్పుడో — అంతే, ఎవడో ఆమాట అనేశాడు. అంతా అదేగా అంటారు"

"అయినా ప్రతి దానికీ తెలుసు పోదూ!"

"ఇవాళ మాకు తెలుగులో చాల అద్భుతం, ఆనందంగా జరిగిం దనుకో."

"ఏమిటి విశేషం?"

"రాగంతీస్తున్నా డా రసంగారు. ఎవడో వెనక రాగంతీశాడు. వెధవల్లారా వినండ్రా అంటాడు. నువ్వే వంటూ లేచిపోయారో పదిమంది హీరోలు. అక్కడ్నుంచి నానా హంగామా .... క్లాసు కేన్సిల్ అయింది"

"అయినా అదేం అన్నయ్యా అంత అల్లరి మరీను. మాష్టారికూడా పెద్దే."

"అందులోనే ఉంది మరి అందం ఆనందం.... ఏంటేంటో మరి రాసుకుంటేదు కవిత్వం ...."

ఇద్దరు నవ్వుకొన్నాళ్ళు.

* * *

[illegible] బి. ఏ. సి. లో [illegible]. చాలా బాగుండే వారోజులు. అప్పయ్య బి. యే. లెట రేచరు మెయిలుతో జాయినయ్యాడు. తను టి. ఎస్.సి. చదివింది. ఫస్టియర్‌లో తనకు ఇంగ్లీషులోను, తెలుగులోను ఫస్టుమార్కు లొచ్చినందుకుగాను 'కాలేజీ'కు బుక్స్ ఏవో ఇచ్చారు. "బి. ఎస్.సి. తెలుగు ఇంగ్లీషు ప్రైజు లేంటని వాళ్ళంతా ఉడుక్కుంటున్నారు రమా!" అన్నా డప్పయ్య.

"కావుంది లే. మీకు మాకు ఒకే బుక్స్ అయినప్పుడు మీ బి. ఏ. వాళ్ళకే రావాలేముంది" అంది తను.

ఒకరోజు ఇద్దరూ తను అంగడిలో కాగితాలు కొనుక్కొని వెడుతుంటే ఎవరో వెనుక గుంపులోనుంచి ......

"ఉభయభాషా ప్రవీణులు, సహోదరులు" అన్నారు.

"అహా ఎవ్వరా వారు ?" అని మరోగొంతు.

తను తలవంచుకొని వెళ్ళిపోయింది. ఇదు వెనక్కి తిరిగి చూసి "బ్రాహ్మ కాగా చదివినా పిల్లలు వాళ్ళే. బి. యే వాళ్ళే ఇవలకట్లు పెట్టుకున్నా రిక్కడకు వెధవలు" అంది.

కాలేజీ అయిపోయిన తర్వాత వచ్చేస్తుంటే తను ఇదుముగా వచ్చే గ్రూపులో ఒక పొడుగాటి అబ్బాయిని చూపించి "ఆతనేనే మధ్యాహ్నం మేమో వాగాడు" అని చెప్పింది. ఆవెళ్ళసారి తలెత్తి చూస్తే ఆ గ్రూపులో రాజన్నకూడా ఉన్నారు. ఇంటి కొచ్చిందర్వాత ఆ అబ్బాయి ఎవరో అడుగుదామని రాజన్నయ్యగదికి అలవాటుగా ఏదో బుక్ పట్టుకొని 'అన్నయ్యా' అంటూ వెళ్ళేటప్పటికి అన్నయ్య ఎవరో ఫ్రెండుతో మాట్లాడుతున్నాడు. 'అన్నయ్యా' అనే పిలుపుకు ఇద్దరూ వెనక్కి తిరిగి చూశారు. "ఏమిటి ? ఆతనే .... ఉభయభాషాప్రవీణ ...." త్వరత్వరగా వెనక్కి వచ్చేసింది తను.

"ఎవ్రటా—మీ చెల్లెలా .... ?" ఆశ్చర్యంగా అన్నట్టున్నాయ్ ఆ మాటలు.

"ఆఁ ఆఁ బి. ఎస్. సి. చదువుతోంది" అన్నయ్య అన్నాడు.

ఆ రాత్రి భోజనాలదగ్గర, ఆ అబ్బాయి ఎవరో అడిగి అది విని అన్నాయ్ అప్పయ్యా అందామనుకొంది. కాని ఏందుకో చెప్పబుద్ధి కాలేదు.

మధు అప్పయ్యతో అప్పుడప్పుడూ ఇంటికి వస్తూండేవాడు. పెద్దమ్మతో చాలా చనువుగా మాట్లాడేవాడు.

సెకండీయర్లో అన్నయ్యా, మధూ ఆవలు విడిచి ఉండేవారే కాదు. అప్పయ్యతో మాట్లాడడానికి తనకు ఏకే చిక్కేదికాదు. అన్నయ్య ఇంటికొస్తే మధు లేకుండా వెళ్ళనుండేవాడు. ఒక్కోటి చేసేతటుకొంటూ వచ్చేసేవారు వాళ్ళిద్దరూ. మళ్ళా ఇద్దరూ మధులాన్నే వెళ్ళిపోయేవారు. అన్నయ్య ఎప్పుడెప్పుడూ అంటూండేవాడు.

"రమా, మా మధుకు నీకు కాంపిటీషనే ఈ ఇయరు. మా మధు ఇంగ్లీషు దంచేస్తాడు మరి. ఇంగ్లీషు నీకే యియరు ఫస్టు ఇవ్వం" అని.

"ఏం చర్యాలేదులే" అనేది తను.

మధొచ్చినప్పుడుకూడా "ఒరేయ్ మా రమ [illegible] ఇంగ్లీషులో ఫస్టు కొట్టేస్తా నంటే" అనేవాడు.

మధు తక్కువగా వచ్చేవాడు. ఇప్పుడు తను తోసి వినేది. కాని ఎప్పుడూ మధుతో మాట్లాడ లేదు. అన్నయ్యా మధూ మాట్లాడుకుంటుంటే తను త్వరత్వరగా లోపలి కెళ్ళిపోతుంటే పెద్దమ్మ "సత్యరమా, నువ్వు కాలేజీలో ఎలా ఉంటున్నావే మరి. మరో రాజీలాగా మగవాళ్ళ కంటపడవా" అనేవారు. ఈ మాటలు వాళ్ళకు వినిపిస్తాయేమో అని తను సిగ్గుపడేది. బహుశా 'నవ్వుకొనేవారేమో వాళ్ళిద్దరూ.

* * *

ఆనాడు అప్పయ్యింటికి తనదగ్గర కూర్చొని ఒకటే కబుర్లు చెబుతున్నాడు.

"ఏమన్నయ్యా నీ మధు లేడా యేంటి" అంది తను.

---

"ఇది సిటీ హోలండీ?" అని ఫోన్ ఆపరేటర్ ఒకటి కెండు సార్లు చెప్పాడు జోను.

"సిటీహోలా!" ఆమె ఎలాగో నిలతొక్కుకుని తడబడుతూ అన గలిగింది మళ్ళా.

"జోను. మీ కేం కావాలి?"

"ఎవ్వరూ అక్కర లేదండీ! మావారి డైరీలో ఈ నెంబరు కనిపిస్తే ఫోన్ చేశాను." ఆమె తపీమని టెలిఫోన్ పెట్టేసింది.

రమేశ్‌బాబు (గుంటూరు)

---

"లేదు రమా రాజీలు వాళ్ళింటికి వెళ్ళాడు [illegible]" న్నాడు.

"అదా సంగతి. ఏమిటి మాట్లాడలేదు అప్పయ్య ఇంతసేపు కూర్చున్నా దీనిట్లో అనుకున్నారు నేను."

"సరేతావులే."

భోజనాని కూర్చున్నాము. అక్కడకూడా తెలిపేలేకుండా అప్పయ్య ఏదేదో చెప్పేస్తున్నాడు. తను అన్నయ్య కబుర్లకు నవ్వుతూ భోంచేస్తోంది.

"అమ్మా ఈ కూరలో అస్సలు వేసుకున్నా రుచి చెయ్యడం మర్చిపోయారమ్మా!" తను ఫిర్యాదుచేసింది.

"ఏడిసినట్లేరా. పెళ్ళాం వస్తే కూరలో రుచి తెస్తుందిలే" పెద్దమ్మన్నారు.

"పెళ్ళామే రువమ్మా .... కూరెందుకు. కూరలో రుచెందుకు ?"

"ఏమిటేమిటో మాట్లాడుతూ [illegible] అప్పయ్యంటే [illegible]. తను [illegible] "[illegible]" అని కడుపు పట్టుకొంది.

అప్పయ్యా "అమ్మా" అని కడుపు పట్టుకొంటూ అక్కడ పెక్కిరిస్తున్నాడేమో అనుకొంది.

అప్పయ్య భోజనంచెయ్యడం చేసి ఇటో ఎళ్ళి మంచంమీద పడుకొని ఒకటే బాధపడుతున్నాడు. తన కేం చెయ్యాలో తోయలేదు.

"అమ్మా! రమా! కొంచెం మంచినీళ్ళి య్యా!"

పెద్దమ్మ కంగారుపడిపోయారు. నాన్నగారు పక్కింటి డాక్టరుగార్ని తీసుకొచ్చారు. ఆయన ఏమిటేమిటో చెప్పారు. టాక్సీ తీసుకొచ్చారు. ఆ రాత్రంతా మందులిచ్చారు ఇంజక్షన్లిచ్చారు ఏవేవో చేశారు.

తను అప్పయ్యమంచం ప్రక్కనే కూర్చొని మరితేదానిలా చూస్తూంది.

"అమ్మా .... అమ్మా .... రమా ...." అప్పయ్య ఒకటే బాధపడుతూ అమ్మనా, నన్నూ పిలుస్తున్నాడు.

"అప్పయ్యా...." ఏల్లలో పిల్ల, తను అప్పయ్య మంచంమీదికి వంగింది.

అప్పయ్య తనచెయ్యి గట్టిగా పట్టుకొని "రమా .... నేను .... బ్రతకనురమా ....." అన్నాడు. తనకు ఏమీ రాలేదు. "అలాగనకన్నయ్యా ...." ఏంటో అంటూంది.

"నువ్వు లేమ్మా" ఎవరో తన్ని దూరంగా తీసుకెళ్ళారు.

అంతా గోల్లుమన్నారు.

"నాయనా—నా తండ్రీ!" పెద్దమ్మ [illegible] విలపిస్తుంది.

తను కుళ్ళి కుళ్ళి ఏడ్చింది. అమ్మా ఎంత మంచివాడమ్మా .... హాస్పిటల్ర కర్రాడు .... పేషెట్ అన్నారు. ఏవో చేశారు. ఎవరో వస్తున్నారు. ఎవరో వెళ్తున్నారు.

"మధు వచ్చాడు రాజా, మధొచ్చాడు చూడు."

వెళ్ళాయిలో కబుర్లు చెబుతున్నావా! రామం లొచ్చాడు. పెద్దమ్మ మధుని చూసి బావురుమంది. మధు లోపలి పాయింటేం వచ్చి పెద్దమ్మ దగ్గర కూర్చొని ఓదార్పుగా [illegible] చెబుతుండేవాడు.

* * *


ఒకరోజు సాయంకాలం గదిలో కిటికీ దగ్గర కూర్చొని బైట తోటలో పెట్ల పూలను చూస్తూ అన్నయ్యతో చిన్నప్పటి ఆటలు .... పెద్దవయ్యి కబుర్లు అన్నీ తలచుకొంటుంటే తన కళ్ళల్లో కన్నీరు చారికల్లై కారిపోతోంది.

"రమాదేవిగారూ ...." బాధగా, ఆప్యాయంగా ఉంది కంఠం.

తను ఉలిక్కిపడి వెనుదిరిగి చూసింది. 'మధు!' తలుపుదగ్గర నుంచున్నాడు. కొంచెం చిక్కాడు. తల రేగిపోయింది. చ్రెరిగా ఉన్నాడు.

కన్నీళ్ళ గొంతుతో తుడుచుకుని 'రండి!' అంది. లోపలికి రెండడుగులు వేసి,

"చూడండి, అన్నయ్య చాలా చింపపడి పోతున్నారు. అన్నయ్యకు పెగిలిందన్నా మీరు. మీరైనా నుంచిగా ఉంటే అన్నయ్య సంతో




# మూగబాధ

షంగా ఉంటారేమో అనుకొంటే మీరు మరీ అలా అయిపోతే ఎలా చెప్పండి?"

అత్తయ్య మళ్ళా మీకోసం బెంగపడుతున్నారు. "రమ చూడు పాపనా కుళ్ళిపోతోంది. అది కూడా నన్నన్యాయం చేస్తుందేమో" అంటున్నారు.

రమ కన్నీరుకారుస్తూ అలాగే నిలబడింది.

"చూడండి రేపట్నుంచి కాలేజీకి వెళ్ళండి. కాలేజీకి వెళ్తే కొంచెం బాగుంటుంది. వెళ్తారు కదూ !"

" ........ "

"వెళ్తానండీ .... ! తప్పకుండా రేపు కాలేజీకి వెళ్ళండి ఏం ?"

ఎంత పెద్దవాడిలా చెప్పాడు. ఆనాడు అల్లరి చేసిన మధేనా .... అనిపించింది.

* * *

రమ కాలేజీకి వెడుతుంది. కాని అన్నయ్యపై బెంగ పోలేదు. సాయంత్రం ఇంటికొస్తే అన్నయ్య గురించే ఆలోచనలు. పెద్దమ్మ చిక్కి శల్యమై పోయారు. మధు రోజూ సాయంత్రం వచ్చి ఏవేవో కబుర్లు చెప్పేవాడు. నవ్వించేవాడు. రమకు బెంగ పోడానికై అన్నివిధాలా ప్రయత్నించేవాడు. కాలేజీ కబుర్లు, సినిమా కబుర్లు, రాజకీయాలు, విమర్శలు ఏవేవో చెప్తూ ఉండేవాడు. మధు వచ్చిన కాస్సేపు ఇల్లు కలకల్లాడేది.

మధంటే పెద్దమ్మకు ప్రాణం. రమకు మధు దగ్గర చనువేర్పడింది.

* * *

"రమా....!" మధురంగా ఉంది కంఠం. అన్నయ్యపిలుపు జ్ఞాపకం వచ్చి దిగులనిపించింది.

"రమా .... !" మళ్ళీ పిలిపించుకోవా లనిపించింది. పక్కమీదనుంచి లేచి తలుపుతీసింది.

"లోప లేంచేస్తున్నావు రమా .... ఏడుస్తున్నావా ?"

ఏమి టివాళింత చనువుగా మాట్లాడేస్తున్నాడు. తనను "రమా" అని పిలవడం ఇదే మొదలైనా కొత్తగా ఫీలయినట్లయినా లేదు, అనుకొని,

"ఏం లేదండి" అందిరమ.

రమ లోపలికి వచ్చి కుర్చీలో కూర్చుని పైటతో మొహం తుడుచుకొంటూ "చూడు రమా!"

"ఒక వ్యక్తి మరో వ్యక్తిని తన అతి సన్నిహితులుగా భావించాడనుకో"

" .... " రమ మధువేపు చూస్తోంది.

"అప్పు డవతలివ్యక్తి ఇతరెవరో పరాయి వారిగా తలచి దూరదూరంగా ఉంటే ఈ మనిషి కేమనిపిస్తుంది."

"బాధనిపిస్తుంది."

"హా .... అప్పు డవతలి వ్యక్తికూడ తనకు ఇష్టంలేకపోయినా .... ఈమనిషి ఆత్మసంతృప్తి కోసమైనా సన్నిహితంగా మాట్లాడొచ్చుగా."

"ఊఁ"

"రమా ...." పెద్దమ్మ పిలుపు.

"అమ్మా !"

"ఎవరమ్మా."

"మధుసూదనరావుగా రొచ్చారమ్మా."

"మధొచ్చాడా ! ఎప్పుడొచ్చావు నాయనా !"

"ఇప్పుడే అత్తయ్యా .... వస్తున్నా నుండు."

"రమా నే చెప్పిన ఉపోద్ఘాతమెందుకో తెలిసిందా ?"

" ........ "

"దయచేసి నన్ను మధూ అని పిలు. అది నీకూ ఉచ్చారణ సౌలభ్యం. నాకు .... " లేచి వెళ్ళిపోయాడు.

ఏమిటో మధు, మరీ చను వెక్కువైపోతోంది. అనుకొంది రమ. అయినా తనెలా పిలవాలి మధూ అని. ఊహూఁ పిలవను. పిలిస్తేనేం .... ఏమిటో.

* * *

"రమేదత్తయ్యా!"

"ఇంట్లో ఉంది మధూ" అదేమిటో కాలేజీనుంచొచ్చి కాస్సేపైనా హుషారుగా ఉండదు ...."

"నే మాట్లాడిస్తాలే అత్తయ్యా" అంటూ లోపలి కొచ్చేసాడు.

"రమా!"

"ఏమిటి మధూ" ధైర్యం కూడగట్టుకుని చివరి రెండుమాటలూ అంది.

మధుమొహం విప్పారింది. ఇకా ఏమీ తెలియకుండా,

"అరే మీకు మాటొచ్చా. ఊహూఁ రావను కొన్నా. అత్తయ్య మీకు కబుర్లు నేర్పించడానికో ట్యూటర్ని పెట్టాలనుకొంటున్నారు. ఒద్దని చెప్తాలెండి పాపాయిగారూ .... ఏది .... ఇల, ఈగ, ఉడుత, ఊయల .... "

రమ నవ్వేసింది.

ఆరోజు పెద్దమ్మ ఏదో సంబంధాలు, చుట్టరికాలు ఏవేవో చెప్పుకొచ్చి చివరకు మధు మన బంధువే నన్నారు. అహా అలాగా అంది రమ. ఈ విషయం తెలిస్తే మరీ ఇంట్లో మనిషై పోయేలా ఉన్నాడు.

అయినా మధుతో తనకంత చనువు కూడ దేమో కొంచెం దూరంగా ఉండాలనుకొంది.

"పెద్దమ్మా మధు మన చుట్టమని మధుకు తెలుసా."

"తెలుసే. ఎందుకు తెలియదూ. నేనేగా అడిగాను మొదట వాళ్ళ నెవరబ్బాయివని. అప్పుడే చెప్పాను వాడికి."

"ఊహూఁ."

* * *

రమ వరండాలో కూర్చుని ఏదో పుస్తకం చదువుతోంది.

మధు వచ్చి పక్క కుర్చీలో కూర్చున్నాడు.

రమ కావాలనే పలుకరించలేదు. ఏమిటో మధుతో చను వెక్కువయ్యేకొద్దీ ఏదో బెంగగా ఉంటుంది. ఈ చనువే నన్ను మధునుంచి దూరం చెయ్యలేనిదిగా మారుతుందేమో అనిపిస్తుంది.

"ఏమిటి రమా చదువుతున్నావు ?"

రమ పుస్తకంలోనే చూపునుంచి ఏదో చెప్పింది.

మధు కాసేపు కూర్చుని "నే వెడతాను రమా" అని లేచి వెళ్ళిపోయాడు.

తన కెందుకో బాధనిపించింది. కొంచెం మాట్లాడితే ఏం పోయె అనుకుంది.

ఆ సాయంత్రం మధు వచ్చాడు. మాట్లాడాలను కుంది. ఊహూ అలాగే ఉంటే మధుకు దూరంగా ఉండొచ్చు. అయినా తనెందుకు కలనితో అంత సాహసర్యం ? మధు పలుకరించి ఏవేవో చెప్పాడు. తను ఊఁ ఊఁ అని సమాధానాలు చెప్పింది కాని సరిగ్గా మాట్లాడలేదు. మధు వెళ్ళిపోయాడు. ఆరాత్రి తన మనస్సెందుకో చాల కలవరపడి పోయింది. మధు బాధపడ్డాడేమో. అయినా తనెందుకంత శ్రద్ధ తీసుకోవాలి. మధుతో మాట్లాడితే తప్పేమిటి ? ఉహూఁ, తప్పే. మధును తను విడిచి పెట్టలేనంత గాఢంగా తన స్నేహం పరిణమిస్తే .... మధు తనవాడౌతాడా .... ?

మనస్సులో పిచ్చి ఆలోచనలు.

అరోజు మధు వస్తాడేమో అని చూసింది.... అనుకొన్నట్టే మధు రాలేదు. ఇంక మధు రాడు. మధు మనస్సు చాల బాధపడింది.

రెండవరోజు కాలేజికి వెళ్ళిందగ్గర్నుంచి సాయంత్రం ఎప్పుడౌతుందా .... ? అని చూసింది. మధుకోసం మా సాయంత్రం వెయ్యి కళ్ళతో చూసింది. ఉహూఁ రాలేదు.

"మధెందుచేతో ఇవ్వాళా రాలేదూ ...." అన్న పెద్దమ్మ మాట విని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. వెళ్ళి పక్కమీద పడుకొని ఏడ్చింది.

మూడోరోజు మధు వచ్చాడు.

"అత్తయ్యా !"

"మధూ ! ఏం నాయనా ఊళ్ళోనే ఉన్నావా .."

మధూ, అమ్మా కూర్చొని కబుర్లు చెప్పు కొంటున్నారు. తనక్కడకు వెళ్ళాలనుకొంది. కాని వెళ్ళలేదు. గదిలోకెళ్ళి పుస్తకం తీసి చదువుకుంటున్నట్టు నటిస్తూ మధు వస్తాడో రాడోనని చూస్తుంది.

మధు వస్తే తనలో ఏవిధమైన మార్పు తెలియనివ్వకుండా ఉండాలనుకొంది. కాని తన మనస్సు తన అధీనంలో లేకుండా మధును వెన్నంటి పోతుందని రమ అప్పుడే తెలుసుకోగలిగింది.

"ఏం మధూ ఇన్నిరోజులు రావడం మానే సావ్." మధు వచ్చి రావడంతోనే రమ అడిగింది. కంఠంలో ఒకవిధమైన బాధ స్ఫురించింది.

ఎన్ని రోజులు రమా, రెండ్రోజులేగా .... మధు రమకళ్ళల్లోకి చూస్తున్నాడు. రమ తన రెప్పలు బరువుగా పైకెత్తి మధు తన్నే చూస్తుంటే సిగ్గుతో కనురెప్పలు వాల్చేసింది. ఆ వాలుగు కళ్ళల్లో ఏదో మూగభావాల సందేశం.

*                *

ఎందుకు మధు కోసం తనకింత తపన. రమ పదేపదే ఆలోచించింది. ఏమిటీ అనుబంధం తానెంత ప్రయత్నించినా తన మనసు మధుకోసం పరిత పిస్తుంది. "అనుబంధాలు నిర్ణయమకొంటే ఏర్ప డేవి కాదు. అవి వాటంతట అవే ఏర్పడతవి" ఎక్కడో చదివిన మాటలు జ్ఞాపకంవచ్చాయి. నవ్వుకొంది రమ. లేదు. మధును విడిచి తా నుండలేదు.

*                *                *

మధు వాళ్ళమ్మకు జబ్బుచేసిందని ఇంటిదగ్గ ర్నుంచి లెటరు వస్తే రాజోలు వెళ్ళాడు. అప్పు వారంరోజులైందిదే. ఎలా ఉన్నారో ఏంటో వాళ్ళమ్మ గారు. అసలు రోజులు గడవడం కష్టంగా ఉంది.

ఆరోజు కాలేజినుంచి వచ్చి ఏంటో ఆలోచిస్తూ గదిలో పడుకొంది. ఇంతలో పెద్దమ్మ,

"రమా ....! నాన్నగారొచ్చారు" అంటూ తాను గబగబా వరండాలోకి వెళ్ళింది.

"ఏమ్మా బాగున్నావా" నాన్నగారు పలుకరించారు.

ఆ రాత్రి భోజనా లయింతర్వాత తాను చదువుకో డానికి గదిలోకి వెళ్ళిపోయింది. నాన్న పెద్దమ్మ ఏవేవో విశేషాలు మాట్లాడుకొంటున్నారు. కాస్సే పయిం తర్వాత "రమా ఒక్కసారిలా రామ్మా" పెద్దమ్మ పిలుపు.

"కూర్చోవమ్మా ...." అని నాన్నగారు.

"రమా నిడదవోలు రామారావు మామయ్య నెరుగుదువు కదమ్మా ...." అన్నారు.

"ఎవరు నాన్నా నన్ను పంచదార చిలక అన్నారు ఆ మామయ్యా !"

"ఆఁ ఆతగాడి వాళ్ళబ్బాయి చంద్రశేఖర్ మెడిసన్ పాసయ్యి బెజవాడలో డాక్టరు చేస్తున్నాడు. వాళ్ళు నిన్ను కోడలుగా చేసుకొంటామని అడగొచ్చారు. నువ్వదృష్టవంతురాలవమ్మా రమా. కే మాటి

---

గుమాస్తా:— నేను ముగ్గురు గుమాస్తాల పని చేస్తున్నానండి. నా జీతము పెంచాలండి.

యజమాని:— అది కుదరదు — నువ్వొక్కడవ చేస్తున్న పని ఏ ఇద్దరిదో చెప్పు. వాళ్ళని డిస్మిస్ చేస్తాను.

జి. రామమోహన్ (హైదరాబాదు)

---

చ్చాను. నేను బ్రతికుండగానే నువ్వు పెళ్ళికూతురుగా ... నీ పెళ్ళి చూసి తరిస్తాను."

"ఏమిటిది ? మనకు ఈ ఆలస్యం మంచిది కాదు... అన్నీ చెప్పి ఇంకోసారి చెప్పుకోగలదు తను. భగ వంతుడా తనకేది దారి ?"

"నాన్నా నే నీ ఫస్టియర్ పూర్తి చెయ్యక్కర లేదా ? చదువుకొంటాను నాన్నా." అంది తను.

"ఆఁ ఆఁ చదువుకేంలే అమ్మా. నిన్ను అదృష్ట దేవత వరిస్తే చదువెందుకాపేం రమా. తర్వాత కట్టుకోవచ్చులే పరీక్షలు." తాపీగా చెప్పి నాన్న వెళ్ళి పక్క సర్దుకొంటున్నారు.

తనకు బుర్ర తిరిగిపోతోంది. మెల్లగా అక్క డ్నుంచి లేచి వెళ్ళిపోయింది. గదిలోకి వెళ్ళి ఏడ్చి ఏడ్చి మెల్లగా పెద్దమ్మ దగ్గర కొచ్చి "పెద్దమ్మా మధును విడిచి ఉండలేను పెద్దమ్మా అంది" ఆదేమిటే అన్నయ్యకూడా నీతో సంసారం చేస్తాడా ఏం?" అన్నారు పెద్దమ్మ.

"మధు నాకు అన్నయ్య కాదు పెద్దమ్మా" వెక్కి వెక్కి ఏడ్చింది తను.

"రమా ! ఏమిటి నువ్వంటున్నది. మధుని ప్రేమించానంటావా. మధును రాజన్నయ్యలానే

భావించా వనుకొన్నాను నేను" పెద్దమ్మ ఆశ్చర్యాన్ని ప్రకటించారు. తల్లిలేని లోటుతీర్చిన పెద్దమ్మ తన మనసుని తెలుసుకోలేకపోయింది.

"ఎంతపని జరిగింది రమా ! ఇప్పు డిలా .... నరేలే మువ్వెళ్ళి పడుకో నాన్నతో నే చెప్తా."

మర్నాడు తను చాలా ఆలస్యంగా లేచింది. నాన్న గారు త్వరత్వరగా తనదగ్గరకు వచ్చి,

"ఏమిటి రమా నిజమేనా ? ఇంతదాన వయ్యావు తెలుసుకోలేదమ్మా. నువ్వు నామాట వింటావని నమ్ముకొని వాళ్ళకు మాటిచ్చారు. ఇప్పుడేం కావాలి. పలుకుబడితో నేను తల ఎత్తుకోగలనా అడినమాట తప్పి—

నాన్నగారు గదిలో అటూ ఇటూ పచారుచేసి, "నా గౌరవం నిలపాలనే భావం నీ కే కోశాన్నైనా ఉంటే రేపు ప్రయాణానికి సిద్ధమవ్వమ్మా ...." అంటూ బైట కెళ్ళిపోయాడు.

"నాన్నా ! నా సుఖం కంటే నీమాటనిలకడే ముఖ్యమా ! నేను మనుసొకరికిచ్చి మనసిచ్చిన మరో దిక్కున చేసుకొని సుఖపడగలనా" ఏమేమో అడగాలను కొంది. నాన్నగారంటే భయమో, గౌరవభావమో, ఏదో తననేమాటా మాట్లాడకుండ చేసింది.

ఏమవుతుంది తన బ్రతుకు చివరకు ? ఇప్పుడు అన్నయ్య ఉంటే నాన్నతో పోట్లాడి పెళ్ళిని నిలుపుచేయ్యడా ! తన కోర్కె తీర్చేవాడు కదా .... భగవంతుడా తనసౌఖ్యానికి నోచుకోలేదు కాబోలు. మధేమనుకొంటాడు ? అయ్యో మధూ, నీదగ్గర కడసారి సెలవుకూడా తీసుకోలేక పోతున్నాను. ఏడ్చి ఏడ్చి బరువుగా లేచి మెల్లగా. పెట్టెలో బట్టలు సర్దింది. ఎవరి గౌరవాలకోసమో తన జీవితం బలియై పోతుంది .......

*                *                *

తనుండి రావట్టిపోతుంటే పెళ్ళి హడావిడి చకచకా జరిగిపోయింది.

"మా అమ్మాయి అదృష్టం. మీ అబ్బాయి వంటి అదృష్టవంతుడంటి అలాంటి పెళ్ళాం దొరకడం."

"ఏమమ్మా మాఅబ్బాయికేం మన్మథుడు" ఎప్పుడో పెట్టిపుట్టింది మీ అమ్మాయి వాణ్ణి చేసుకో డానికి.

వేళాకోళాలు, వెక్కిరింపులూ, న కిలు, గాజుల గలగలలు, మేళ్ళు ఈ సందడి మధ్య మీ అందమై పెళ్ళయిపోయింది.

పెళ్ళయిన వెంటనే శేఖ తీసుకెళ్ళిపోయాడు.

తనకు మధుమనుగూర్చి ఎం మంది. ఏమనుకున్నాడో, ఏం ఆవేదన .... తనేమిటంతో వెర్రిలగు ఫలింప సంపించలేదు. ఇదంతా ఏదో కథగా జరి ఇవన్నీ ఆలోచించుకొంటూ దిగులుగా ఉంటే

"ఏమిటి రమా, నీ కళ్ళల్లో అంత దైన్యం" శేఖర్ అన్నాడు.

"రమా ఎందుకు నాతో అబద్ధం చెప్తావు. నీలా కళ్ళతో మాట్లాడలేకపోయినా నాకు నీ కళ్ళు చెప్పే కథలు తెలుసులే", "ఎందుకు రమా అలా ఉన్నావంటే" "ఏమీలేదు అన్నందుకు" మధన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి.

తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది




## మూగ బాధ

"కష్టం ...ఉన్నావు మధూ" అంటూ "అవును రమా! నిన్నిప్పుడో కవికి చూపిస్తే .... ఒక మహాత్తరమైన కథను వెలువరిస్తాడు. ఆ కళ్లల్లో ...."

ఎందుకో శేఖర్ మాటల్లో మధు గుర్తుకొచ్చాడు. పెద్దమ్మకు ఉత్తరం వ్రాసి కనుక్కుందామంటే .... ఏమిటో .... అభిమానానికి అలా ఉండిపోయింది.

పెద్దమ్మ దగ్గర్నుంచి ఉత్తరంవస్తే మధువిశేషాలు గురించే వెతికేవి కళ్ళు. కాని పెద్దమ్మ మధునుగూర్చి ఏమీ వ్రాసేదికాదు. ఒకరోజు పెద్దమ్మ దగ్గర్నుంచి లెటరు వస్తే ఆనేమి ఆత్రత లేకుండానే విప్పింది.

ప్రియమైన రమకు పెద్దమ్మ దీవించి వ్రాయుట—

రమా, నావల్ల చాల అన్యాయం జరిగిపోయిందమ్మా. మధు నీ పెళ్లి విషయం తెలుసుకొని పిచ్చివాడైపోయాడు. నువ్వు బాధపడతావని ఇంతవరకూ నీకీవిషయం వ్రాయలేదు. ఏంటో వెతుక్కుంటున్నట్టే నడిచేవాడు. ఏమిటి మధూ అలా ఉంటున్నావంటే ఏమీలేదత్తయ్యా అనేవాడు. నాకు మీ ఇద్దరిమధ్యా ఇంతటి అనురాగం నెలకొని ఉందని తెలిస్తే ఇంతవరకూ రాకపోవును. అయినా విధి అలా లిఖించాడేమో. నీ పెళ్లివిషయం లేమీ మనమింకా అనుకోనందే నీ పెళ్లి కుదుర్చుకొని మీ నాన్న రావడమేమిటి ? మధు పిచ్చిపిచ్చిగా ఉంటూనే, ఉన్నట్టుండి ఇంటికి వెళ్లాడు. అక్కడ జ్వరం తగిలిందని .... ఎవరో డాక్టరు ట్రీట్ చేస్తున్నాడని ఆమధ్య నాకొ లెటరు రాసాడు. నిన్ననే వాళ్ల నాన్నగారు ఉత్తరం రాసారు. మధు మొన్న శనివారం పోయాడట ......"

ఇంకా ఏవేవో విశేషాలు రాసిఉన్నాయి. అక్షరాలు కనిపించలేదు. కళ్ళు తిరిగిపోయాయి. "మధూ .... నావలన నీ జీవితానికే అన్యాయం జరిగిపోయింది. నన్ను క్షమించు. నేనొక అస్వతంత్రను. నిన్ను దక్కించుకోలేకపోయాను .... బావురుమని ఏడవడానికికూడ నోచుకోలేదు తను. కుళ్లి కుళ్లి ఏడ్చింది. తన బాధ నెవరికి చెప్పుకోగలదు. ఏమని చెప్పుకోగలదు. "నా సర్వస్వం అనుకొనే సొత్తు పరాయివారికి చెందిపోతే తీరని ఆవేదనతో మరణించావా .... ఏమనుకొన్నావు నన్ను గూర్చి. ఒక కఠినాత్మురాలననుకొన్నావా .... మధూ నిన్ను కడసారి ఎప్పుడు చూశాను. నిన్ను విడిచిపోతున్నానని చెప్పనుకూడా లేకపోయాను .... నా మనసున మల్లెలు పూయించిన మధూ. మన కథ ఒక కలయ్యిపోయిందికదా...." గుండెలు పిండేసే బాధ.

అన్నీతలంచుకొని రమ వెక్కి వెక్కి ఏడుస్తుంది.

"రమా! రమా! ఏమిటి! ఏడుస్తున్నావా. నీ మనసు మరీ మెత్తన. అందుకనే నేనేమీ చెప్పను..... లే .... లే అంటూ రమను మంచంమీద నుంచి లేపి కళ్ళు తుడిచి, ఏమిటి రమా! 'నవ్వ్వా, నవ్వాలి" అన్నాడు.

గుండెలు తరిగే వేదనను మదిలోనే మూగబాధగా కలిచివేస్తుంటే శేఖర్నుచూసి నవ్వుకోలుగా నవ్వింది. ★